ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ:13.09.2024 సమయం 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా భారత్‌ను తీర్చిదిద్దడంలో విమానయాన రంగం కీలక పాత్ర పోషించిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.
2. కోల్ కతాలో నిరసన తెలుపుతున్న జూనియర్ డాక్టర్లతో చర్చకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తెలిపారు.
3. ఉత్తరాఖండ్‌లో ఈరోజు, రేపు భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది.
4. చెన్నైలో జరిగిన దక్షిణాసియా జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ తొమ్మిది బంగారు పతకాలను కైవసం చేసుకుంది.

------------------------------

**FINAL PM - ASIA PACIFIC CONFERENCE**

ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా భారత్‌ను తీర్చిదిద్దడంలో విమానయాన రంగం కీలక పాత్ర పోషించిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఈ రంగం ద్వారా ప్రజలను, సంస్కృతి, శ్రేయస్సును అనుసంధానించడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. న్యూఢిల్లీలో జరిగిన

పౌర విమానయానంపై ఆసియా-పసిఫిక్ మంత్రుల సదస్సులో ప్రసంగిస్తూ, భారతదేశ విమానయాన రంగం - ప్రజలకు ప్రయాణ సౌలభ్యాన్ని, అనుంధానత పెంచుతున్నట్లు మోదీ తెలిపారు. పౌర విమానయాన రంగం కేవలం ఒక దశాబ్ద కాలంలోనే గణనీయమైన వృద్ధిని సాధించిందని అన్నారు. మహిళల నేతృత్వంలోనే దేశం మరింత అభివృద్ధి చెందాలన్నది తమ ప్రభుత్వ నిబద్ధత అని, ఈ మిషన్‌కు విమానయాన రంగం ఎంతగానో సహకరిస్తోందని, దేశంలోని పైలట్లలో దాదాపు 15 శాతం మంది మహిళలే ఉన్నారని మోదీ తెలిపారు. వెర్టిపోర్ట్ ల ఆవిష్కరణపై ప్రజలు తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ సదంర్బంగా సభ్య దేశాలన్నీ "ఢిల్లీ డిక్లరేషన్"ను ఆమోదించినట్లు ప్రధానమంత్రి ప్రకటించారు. ఢిల్లీ డిక్లరేషన్ అనేది ఈ ప్రాంతపు విమానయాన రంగాన్ని కొత్త శిఖరాలకు చేర్చడానికి ఒక దూరదృష్టితో కూడిన ప్రణాళిక. ఢిల్లీ డిక్లరేషన్ ప్రాంతీయ అనుసంధానం, ఆవిష్కరణలు, విమానయానంలో స్థిరమైన వృద్ధికి సంబంధించిన సంకల్పాన్ని మరింత ముందుకు తీసుకెళుతుందని మోదీ అన్నారు. అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ ICAO 80 సంవత్సరాల జ్ఞాపకార్థం 80 వేల చెట్లను నాటుతున్నట్లు కూడా ప్రధాన మంత్రి ఈ సదస్సులో ప్రకటించారు.

**NSD**

-----------------------------

**MAMTA DOCTORS**

కోల్ కతాలోని ఆర్జీ కర్ లో హత్యచార బాధితురాలికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలుపుతున్న జూనియర్ డాక్టర్లతో చర్చకు తమ ప్రభుత్వం సిద్ధంగా

ఉందని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తెలిపారు. కోల్‌కతాలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. జూనియర్ డాక్టర్లు తిరిగి తమ విధుల్లో చేరాలని విజ్ఞప్తి చేశారు. నిరసన తెలుపుతున్న జూనియర్ డాక్టర్లతో ప్రతిపాదిత సమావేశం జరగకపోవడంతో ముఖ్యమంత్రి విలేకరుల సమావేశం నిర్వహించారు. సమావేశాన్ని ప్రత్యక్ష ప్రసారం చేయాలని జూనియర్ డాక్టర్లు డిమాండ్ చేస్తున్నప్పటికి రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించలేదు. పీజీటీ డాక్టర్ పై అత్యాచారం కేసు సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్నందున సమావేశాన్ని ప్రత్యక్ష ప్రసారం చేయడం సరికాదని మమతా బెనర్జీ అన్నారు. జూనియర్ డాక్టర్ల నిరసన కారణంగా మెడికల్ కాలేజీల్లో 27 మంది రోగులు చనిపోయారని, చాలా మంది ఇళ్లలో చనిపోయారని మమతా చెప్పారు. అంతకుముందు, వైద్యులు, రాష్ట్ర ప్రభుత్వం మధ్య - ప్రతిపాదిత సమావేశం అసమ్మతి కారణంగా జరగలేదు. బాధితురాలికి న్యాయం చేయాలని, రాష్ట్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి, వైద్య ఆరోగ్య విభాగం డైరెక్టర్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ జూనియర్ డాక్టర్లు మంగళవారం నుంచి ఆరోగ్య శాఖ రాష్ట్ర ప్రధాన కార్యాలయం - స్వాస్థ్య భవన్ ఎదుట ఆందోళన నిర్వహిస్తున్నారు.

**NSD**

------------------------

**GLOBAL BIO – INDIA:**

భారతదేశం బయోటెక్నాలజీ ఆధారిత బయో-విప్లవ పథకాలను ప్రారంభిస్తోందని కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ సహాయ మంత్రి డా. జితేంద్ర సింగ్ అన్నారు. న్యూఢిల్లీలోని భారత్ మండపంలో జరిగిన గ్లోబల్ బయో-ఇండియా 2024

సదస్సులో డాక్టర్ జితేంద్ర సింగ్ ప్రసంగిస్తూ... ఒకప్పుడు పాశ్చాత్య దేశాల్లో ఐటీ విప్లవం ఎటువంటి ప్రభావం చూపిందో, అదే ప్రభావాన్ని భారత్ పై జీవ విప్లవం చూపగలదని అన్నారు. మంత్రిత్వ శాఖలు, రాష్ట్ర ప్రభుత్వాలు, స్టార్టప్‌లు, పరిశోధకులు, బయో-క్లస్టర్లు, పెట్టుబడిదారులు, అంతర్జాతీయ సంస్థలు, విధాన రూపకర్తలు, పరిశ్రమల ప్రముఖులతో సహా వివిధ సంస్థలు వ్యాపార సంబంధాలు పటిష్ట పరుచుకునేందుకు ఒక వేదికగా కూడా ఇది ఉపయోగపడుతుందని మంత్రి అన్నారు.

**NSD**

--------------------------------

**ఒడిశా**

ఒడిశా ప్రభుత్వం యూనిఫాం సేవల్లో మాజీ అగ్నివీరులకు ఫిజికల్ టెస్ట్ నుండి మినహాయింపుతో పాటు 10 శాతం రిజర్వేషన్, మూడేళ్ల వయో సడలింపు కల్పించాలని నిర్ణయించింది. ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంలో తీసుకున్న ఈ నిర్ణయం, పోలీసు, అటవీ, ఎక్సైజ్, అగ్నిమాపక లేదా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన ఇతర సేవల వంటి యూనిఫాం సేవల్లో మాజీ అగ్నివీరులకు అనేక అవకాశాలు కల్పిస్తోంది.

**NSD**

-----------------------

## NITI AAYOG-PANDEMIC REPORT

"భవిష్యత్తు మహమ్మారుల సన్నద్ధత, అత్యవసర స్పందన ఒక కార్యాచరణ" అనే పేరుతో నీతి ఆయోగ్ నిపుణుల బృందం నివేదికను విడుదల చేసింది. భవిష్యత్తులో ఏదైనా ప్రజారోగ్య అత్యవసర పరిస్థితి గాని మహమ్మారి గాని

సంభవిస్తే అందుకోసం సంసిద్ధం కావడానికి, వేగవంతమైన ప్రతిస్పందన వ్యవస్థను కలిగి ఉండటానికి దేశం కోసం కార్యాచరణ ప్రణాళికను అందించడం ఈ నివేదిక మౌళిక లక్ష్యం. కాగా, కోవిడ్-19 అనుభవం నుండి నేర్చుకుని, భవిష్యత్తులో వచ్చే మహమ్మారిలను ఎదుర్కోవడానికి ఒక కార్యాచరణను సిద్ధం చేయడానికి నీతి ఆయోగ్ నిపుణుల బృందాన్ని ఏర్పాటు చేసింది.

**NSD**

------------------------------

**AYUSH**

ఆయుష్ మంత్రిత్వ శాఖ తన మూడవ విడత ప్రత్యేక కార్యక్రమం కింద - పదమూడు వందల కంటే ఎక్కువ ప్రజా ఫిర్యాదులను పరిష్కరించింది. పని ప్రదేశాల్లో పరిశుభ్రతను మెరుగుపరచడం, నిర్వహించడం లక్ష్యంగా ఈ ప్రచారాన్ని నిర్వహిస్తున్నట్లు మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇది పార్లమెంటు సభ్యుల నుండి 33 సూచనలు, 18 పార్లమెంటరీ హామీలు, 187 ప్రజా ఫిర్యాదుల అప్పీళ్లతో సహా పెండింగ్‌లో ఉన్న వివిధ సమస్యలను కూడా పరిష్కరించింది.

**NSD**

-------------------

## IMD

ఉత్తరాఖండ్‌లో ఈరోజు, రేపు భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. వాయువ్య మధ్యప్రదేశ్‌లో రుతుపవనాల అల్పపీడనం నెమ్మదిగా ఉత్తరం ఈశాన్య దిశగా కదులుతుందని దీని ఫలితంగా దేశంలోని వివిధ ప్రాంతాలలో భారీ వర్షాలు కురుస్తాయని IMD శాస్త్రవేత్త ఆర్.కె జెనామణి చెప్పారు. రాజస్థాన్‌లోని పలు ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు జనజీవనం

అస్తవ్యస్తమైంది.

**NSD**

---------------------------

**జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్**

చెన్నైలో జరిగిన దక్షిణాసియా జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ తొమ్మిది బంగారు పతకాలను కైవసం చేసుకుంది. మహిళల డిస్కస్ త్రోలో అనీషా రికార్డు స్థాయిలో 49.91 మీటర్ల దూరం విసిరి తొలి స్వర్ణాన్ని సాధించింది. 2018లో ఎ బజ్వా నెలకొల్పిన 48.60 మీటర్ల రికార్డును అధిగమించింది. అమానత్ కాంబోజ్ 48.38 మీటర్ల త్రోతో రజతం గెలుచుకుంది. శ్రీలంకకు చెందిన జేహెచ్ గౌరంగనీ 37.95 మీటర్లతో కాంస్యం కైవసం చేసుకుంది.

**NSD**

---------------------------

**NOMINATIONS**

వచ్చే ఏడాది గణతంత్ర దినోత్సవం నాడు ప్రకటించే పద్మ అవార్డులు-2025 కోసం నామినేషన్లు, సిఫార్సులు ఈనెల 15 వరకు స్వీకరిస్తారు. ఈ ఏడాది మే 1 నుంచి ఈ ప్రక్రియ ప్రారంభమైంది. నామినేషన్లు రాష్ట్రీయ పురస్కార్ పోర్టల్ WWW.awards.gov.in లో ఆన్‌లైన్‌లో మాత్రమే స్వీకరిస్తారు. సిఫార్సుల్లో అన్ని వివరాలు నమోదు చేయవలసి ఉంటుంది. అవార్డుకు అర్హులైన వారి ప్రత్యేకమైన, అసాధారణమైన విజయాలు లేదా సేవలను వివరించవలసి ఉంటుంది. వారికి సంబంధించిన సమాచారాన్ని గరిష్ఠంగా 800 పదాలలో వివరించాలి.

**NSD**

**GAURAV** **EP-I**
**12.09.2024**
**FINAL PM - ASIA PACIFIC CONFERENCE**

Prime Minister Narendra Modi has said that the aviation sector has played an important role in making India the fastest-growing economy in the world. Through this sector, the government is working to connect people, culture, and prosperity. Addressing the Asia-Pacific Ministerial Conference on Civil Aviation in New Delhi today, Mr. Modi **said that an increasing middle class, leading to higher demand, are driving forces behind the progress of this sector.** He added that India's aviation sector is undergoing a remarkable transformation, enhancing ease of travel for citizens and boosting connectivity. **The Prime Minister said that, in India, the growth of the civil aviation sector is unprecedented. In just a decade, India has undergone a huge transformation. He said that, over these years, India has evolved from an aviation-exclusive country to an aviation-inclusive one. Mr. Modi stated that women-led development is a commitment of his government, and the aviation sector is significantly contributing to this mission. He added that about 15 percent of pilots in India are women. He also said that people must be aware of the innovation of Vertiports. Mr. Modi explained that it is a model of air transport that is improving the ease of travel in cities. He said the government is preparing the country for advanced air mobility. The Prime Minister added that the day is not far when traveling by air-taxi will become a reality.**

The Prime Minister proclaimed the adoption of the "Delhi Declaration," by all the member states. The Delhi Declaration is a visionary roadmap to elevate the region's aviation sector to new heights. Mr. Modi said that the Delhi Declaration will advance the resolve for regional connectivity, innovation, and sustainable growth in aviation. The Prime Minister also announced the planting of 80 thousand trees to commemorate 80 years of the International Civil Aviation Organization (ICAO) at the 2nd Asia-Pacific Ministerial Conference on Civil Aviation.

**<><>ANUPAM/2014 HRS**

**GAURAV:MS**
**12.09.2024**
**MAMTA DOCTORS**

West Bengal Chief Minister Mamata Banerjee today said, her government is open to discussion with the protesting junior doctors who are demanding justice for the RG Kar rape and murder victim. Addressing a press conference in kolkata she said, the junior doctors should return to their work. The Chief Minister held the press conference after the proposed meeting with the protesting junior doctors did not take place. The junior doctors have been demanding the meeting to be live telecast for which the state government did not agree. Ms. Mamata Banerjee said, as the rape and murder case of the PGT doctor is pending in the Supreme Court, it would not be proper to live telecast the meeting. She said, 27 patients had died at medical colleges and many at homes due to the cease-work of the junior doctors.

Earlier, the proposed meeting between the doctors and the state government failed to take place twice on Tuesday and Wednesday because of dissidence. The junior doctors are sitting -in infront of the Swasthya Bhawan, the state Headquartes of the health department since Tuesday demanding resignation of the Health Secretary, Director health and Director Health Education of the state as well as justice for the victim.

**<><><>KALYAN LAHA/KOKATA/MAIL/2059 HRS**

In the South Asian Junior Athletics Championship, India clinched nine gold medals in Chennai on the second day yesterday.

Anisha secured India's first gold of the day in the women's discus throw with a record-setting distance of 49.91 meters, surpassing the previous meet record of 48.60 meters set by A Bajwa in 2018. Amanat Kamboj won silver with a throw of 48.38 meters, while Sri Lanka's JH Gauranganie took bronze with 37.95 meters.

**<><><>**

The India Meteorological Department (IMD) has issued a red alert for Uttarakhand for today and tomorrow due to extremely heavy rainfall. Talking to Akashwani News, senior IMD scientist R K Jenamani said that the monsoon depression over Northwest Madhya Pradesh is slowly moving North-ward and Northeast-ward which will result in extremely heavy rainfall

around various parts of  the country. In Rajasthan the normal life has been badly affected by heavy rain in the eatern parts of the state.

**<><><>**

The Odisha government has decided to provide 10 percent reservation and a three-year age relaxation, along with exemption from the physical test for ex-Agniveers in uniformed services. The decision, taken at a Cabinet meeting chaired by Chief Minister Mohan Charan Majhi, will offer ample opportunities to ex-Agniveers in uniformed services such as police, forest, excise, fire, or any other services determined by the state government.